క్లుప్తంగా

ఉపాధి కూలీల వేతనాలు పెంచాలి

గన్నవరం: ఉపాధి హామీ కూలీల కనీస వేతనాన్ని రూ. 600లకు పెంచాలని సీపీఎం జిల్లా నాయకులు ఆర్. రఘు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బుద్దవరం శివారులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను బుధవారం కలుసుకున్న ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాన్ని కూడా కేంద్రం పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘ నేతలు బడుగు మరియదాసు, నక్కా రామారావు, మిరప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక బృందాలు

పెనమలూరు: తాడిగడప మునిసిపాలిటీ పరిధిలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా తక్షణ చర్యలు తీసుకోడానికి ప్రత్యేకంగా మూడు బృందాలు ఏర్పాటు చేశామని తాడిగడప మునిసిపాలిటీ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం వివరాలు తెలుపుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని పోరంకి, తాడిగడప, కానూరు, యనమలకుదురు ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. దీని కోసం మూడు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. బృందం-1కు డీఈ కె.రాజారావు, బృందం-2కు డీఈ ఎం.రవికుమార్, బృందం-3కి ఏఈ జి.చంద్రశేఖర్ బాధ్యులుగా ఉంటారన్నారు. ఫిర్యాదులకు 9154690391 ఫోన్‌కు చేయాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు.

వలంటీర్ల రాజీనామా

అంబాపురం(విజయవాడరూరల్): అంబాపురం గ్రామంలో బుధవారం నలుగురు వలంటీర్లు రాజీనామా చేసినట్టు గ్రామ సచివాలయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు తెలిపారు. దీంతో గ్రామంలో మొత్తం 18 మంది వలంటీరు పోస్టుల్లో ఒక్కరూ కూడా లేరు. మార్చి నెలలో ఆరుగురు వలంటీర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించడంలేదని ఎంపీడీఓ ఎ. శ్రీరమ్య సస్పెండ్ చేశారు. మిగిలిన 12 మంది మూడు విడతలుగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు.

బండారుగూడెంలో..

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామ సచివాలయానికి చెందిన 12 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను మూకుమ్మడిగా ఎంపీడీవో రత్నకుమారికి బుధవారం సమర్పించారు. నిస్వార్థంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వలంటీర్లపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం నేపథ్యంలో రాజీనామా చేసినట్లు వలంటీర్లు పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

గన్నవరం రూరల్: మండలంలోని సూరంపల్లి గ్రామానికి చెందిన కోటా భాస్కరరావుకు బుధవారం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తన తల్లిదండ్రులు తోట సీతారావమ్మ, సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ సహాయం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భాస్కరావుకు గ్రామ వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ ప్రత్తిపాటి రాజా ద్వారా అందజేశారు. అనారోగ్యంతో భాస్కరరావు ఆస్పత్రిలో చేరిన విషయం గ్రామ పార్టీ తెలియజేయగా.. వెంటనే నగదును పంపారు. నాయకులు గుడ్డేటి అనిల్, కాటూరి శ్యాంబాబు, పులపాక కిరణ్, పెదపూడి కోటేశ్వరరావు, కోటా రంగారావు భాస్కరరావును పరామర్శించారు.

విద్యుత్ నాణ్యంగా ఉండాలి

కంకిపాడు: నాణ్యమైన విద్యుత్‌ను సమర్థంగా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ ఏడీఈ బి.నవీన్ కుమార్ సూచించారు. కంకిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. విద్యుత్ సరఫరా తీరుపై సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU
E.P.NO. 15/2022 in O.S.NO.141/2020
Between:
Yarabarla Veera Venkata Srinu Mohan Rao ... DHR
AND
Dasam Subhash Chandra Bose S/o. Basava Siva Raju, D.No.7-234, Srinagar Colony, Vuyyuru Town & Mandal, Krishna Dist. ...JDR

వేలం ప్రకటన

పై నెంబరు ఇ.పి.లో జేడీఆర్ తాలూకు ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని డిక్రీ బాకీ క్రింద ఇప్ప కాబడినందున యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.30-04-2024వ తేదీ ఉదయం గం.10.30 ని.ల నుండి పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావున ఆస్తి కలిగిన పాటదారులు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చునని యావన్మందికి ఇందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: Krishna District, Vuyyuru Sub Registray Vuyyuru Town and Mandal, Sri Nagar Colony in R.S.No.1027/2 in an extant of 169.0 Sq.yards of house site and RCC Building there in the limits of Vuyyuru Municipal Area. Along with Right in 2 Sq.yards with Pathway on East Side from the Site of Dasam Basava Siva Raju to reach southren side road is being **bounded by: East:** Property of Vallabhaneni Veerabhadra Rao, **South:** Property of Dasam Basava Siva Raju, **West:** Property of Meka Rattaiah, **North:** Property of Nadella Vijayalakshmi.

DHR Value : Rs. 20,00,000/-
Amins Value : Rs. 30,00,000/-
Market Value: Rs. 31,43,680/-
వేలం తేది: 30-04-2024

శ్రీ సుంకర నాగ శ్రీనివాసరావు
శ్రీమతి సుంకర శిరీష
డిహెచ్ఆర్ తరపు న్యాయవాదులు
డోర్ నెం.3-339, పోరంకి, పెనమలూరు మండలం, విజయవాడ. సెల్: 9391511611
ఉయ్యూరు తేది:10-04-2024

తెంపల్లి.. తెప్పరిల్లి

- అభివృద్ధి.. సంక్షేమంతో గ్రామానికి కొత్త కళ
- అర్హులందరికీ పథకాలు
- దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



పాఠశాలలో అమలవుతున్న డిజిటల్ విద్యా భోధన



నాడు-నేడు ద్వారా రూపురేఖలు మారిన పాఠశాల



రూ.70లక్షలతో నిర్మించిన శాశ్వత డ్రైనేజీ

గన్నవరం రూరల్: మండలంలోని తెంపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఈ గ్రామానికి శివారు గ్రామంగా బల్లిపర్రు ఉంది. గడచిన ప్రభుత్వాల పాలనలో కనిపించని అభివృద్ధి నేడు కళ్ల ఎదుట సాక్షాత్కరిస్తోంది. ముఖ్యంగా ఈ గ్రామం మురుగు నీరు ముందుకు కదలని ఇబ్బందులతో సతమతం అయ్యేది. ఆ ఇబ్బందులకు చెక్ పెడుతూ రూ.70లక్షల ఖర్చుతో డ్రెయినేజీని శాశ్వత ప్రాతిపదికన నిర్మించారు. రైతుల పొలాలకు వెళ్లే డొంక రోడ్డును రూ.5లక్షలతో నిర్మాణం చేశారు. గ్రామంలో మురుగునీరు నిలబడకుండా 80తూములు ఏర్పాటు చేశారు. అంతేగాక జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.35లక్షలతో పైప్‌లైన్ నిర్మాణం ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ చేసింది. ఎప్పుడో 50ఏళ్ల క్రితం వేసిన పైప్‌లైన్‌లు మురుగు నీటిలో కూరుకుపోగా నేడు పైప్‌లైన్‌ను డ్రెయిన్‌పై నిర్మించారు. నాడు-నేడు పథకం ద్వారా ఎంపీపీ పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.56లక్షలు ఖర్చు చేసింది. డిజిటల్ విద్యా భోధనను అందుబాటులోకి తేవటంతో తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేకపోయాయి. గ్రామంలోని కాలనీలో రూ.19.80లక్షలు ఖర్చుతో బీసీ కమ్యూనిటీ హాలును నిర్మించి పేద ప్రజలకు వసతి సౌకర్యం కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మంచినీటి సౌకర్యం కల్పించి వాటర్ ప్లాంటును నిర్మించారు. ఇదే గ్రామంలో పేదలు ఏనాటి నుంచో సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు గడచిన ప్రభుత్వాలు హక్కులు కల్పించలేదు. అయితే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుణ్యమా అని 14 మంది సాగుదారులకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేశారు. దీంతో దశాబ్దాల కాలం నెరవేరని కోరిక ఈ ప్రభుత్వం తీర్చిందని ఆ కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

శాశ్వత పరిష్కారం..



ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులందరికీ సంక్షేమం అందుతుంది. అర్హత ప్రామాణికంగా సంక్షేమ అమలు జరుగుతోంది. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాం. ముఖ్యంగా డ్రెయినేజీ సమస్య పరిష్కరించాం. పైప్‌లైన్ కొత్తగా నిర్మించాం.

– కొలుసు శిరీషా, సర్పంచ్, తెంపల్లి

దశాబ్దాల కల నెరవేరింది..



ఎంతో కాలంగా అసైన్డ్ భూమికి పట్టా లేకుండా పడుతున్న ఇబ్బందులు ఈ ప్రభుత్వం తీర్చింది. దశాబ్దాల కల నెరవేర్చింది. పొలం పట్టా ఇచ్చి 14కుటుంబాలకు మేలు చేసింది. అంతేగాక అన్ని విధాలుగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి.

– పి.రమణ, స్థానికుడు

ప్రత్యక్షంగా గ్రామస్తులకు అందిన సంక్షేమ పథకాల వివరాలు

పథకం పేరు	లబ్ధిదారులు	అందిన లబ్ధి
జగనన్న అమ్మ ఒడి	411	1,8465700
జగనన్న విద్యాదీవెన	159	54,62,481
జగనన్న వసతి దీవెన	103	16,28,323
వైఎస్సార్ రైతు భరోసా	754	3,71,05,450
డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంట బీమా	65	3,38,887
డాక్టర్ వైఎస్సార్ పంట రుణాలు	221	4,74,163
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	113	6,37,546
వైఎస్సార్ పెన్షన్ కానుక	626	5,88,14,500
వైఎస్సార్ చేయూత	321	1,39,87,500
వైఎస్సార్ ఆసరా	692	3,03,21,242
వైఎస్సార్ సున్నా వడ్డీ	782	18,54,571
వైఎస్సార్ కాపు నేస్తం	3	90,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	5	1,50,000
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	67	64,90,547
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	90	6,40,250
హౌసింగ్	153	80,83,337
వైఎస్సార్ బీమా	12	16,85,000
వైఎస్సార్ వాహన మిత్ర	44	9,20,000
జగనన్న చేదోడు	33	6,80,000
కోవిడ్‌లో వైట్ కార్డు హోల్డర్‌లకు సహాయం	1056	10,56,000
జగనన్న తోడు	72	34,958

■ పై పథకాలతో ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.18.89కోట్లు గ్రామస్తులకు లబ్ధి చేకూరింది. అలాగే నాన్ డీబీటీ విధానంలో మరో రూ. 7.91కోట్లు లబ్ధి చేకూరింది. మొత్తం రూ. 26.80కోట్లు గ్రామస్తులకు ప్రభుత్వం అందజేసింది.



కొత్తగా నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాలు

సంక్షేమ రథసారథుల గెలుపే లక్ష్యం



ఆత్కూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉంగుటూరు: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరొక సారి గెలిపించుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం కోరారు. మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ ప్రచారం బుధవారం కొనసాగుతుంది. గత ఐదేళ్లలో ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని అందజేసిన సీఎం జగనన్నను, ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. తేలప్రోలులో నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ వింత ఆదినారాయణ రెడ్డి, నాయకుడు భూతపాటి ఆశీర్వాదం పాల్గొన్నారు.

ఒకరిపై ఒకరు దాడి.. కౌంటర్ కేసులు నమోదు

పెనమలూరు: మద్యం తాగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున ఘటనపై పోలీసులు కౌంటర్ కేసులు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం తాడిగడప కార్మికనగర్‌కు చెందిన ఎ.మణికంఠ అతని మిత్రుడు వినోద్‌కుమార్, అలాగే కంకిపాడుకు చెందిన నరసింహారావు, అతని మిత్రుడు అమర్‌రెడ్డి ఉగాది పండుగ రోజు వేరువేరుగా వచ్చి పెనమలూరు సెంటర్‌లో మద్యం తాగుతున్నారు. ఆ సమయంలో వీరి మధ్య ఘర్షణ మొదలయింది. దీంతో బీరు సీసాలతో పరస్పర దాడులు చేసుకున్నారు. ఇరువర్గాల వారు గాయపడి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి చికిత్సకై వెళ్లారు. ఇరు వర్గాల నుంచి అందిన ఫిర్యాదులు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భాష మారకుంటే బుద్ధి చెబుతాం

- పెత్తందారీ, అహంకార ధోరణికి నిదర్శనం బోడె
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల చులకన
- వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నేతల స్పష్టీకరణ

కంకిపాడు: సభ్యత, సంస్కారం లేకుండా అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్‌ను హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్‌పై బోడె ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండించారు. కంకిపాడులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చులకన అన్నారు. పెత్తందారీ పోకడలతో మంత్రి జోగి రమేష్‌పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. టీడీపీ హయాంలో గొల్లగూడెంలో నాన్ లేఅవుట్ వేసి ప్రజల్ని దోచుకున్నది గుర్తులేదా?, మౌలిక వసతులు లేక స్థలాలు కొనుగోలు చేసిన పేదలు ఇబ్బందులకు గురవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాల్ మనీ, సెక్స్ రాకెట్, దొంగ పరీక్ష అభియోగాల్లో ఆరోపణలు ఎదుర్కోవటం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, ఓటమి పాలయ్యేందుకు బోడె సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, సీహెచ్‌సీ చైర్మన్ మేదండ్రావు కుటుంబరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తంబాబత్తుల ఓంకారం, నాయకులు కరీముల్లా, మల్లు, చీలి అనిల్, పి.కుమారస్వామి పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో బాలిక అదృశ్యం అయిన ఘటనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురుకు చెందిన బాలిక (16)ఇటీవల పది పరీక్షలు రాసింది. ఆమెను హాస్టల్‌లో పెడతామని తల్లితండ్రులు తెలిపారు. కాగా మంగళవారం రాత్రి ఇంటి నుంచి అదృశ్యమయింది. ఆమె కుటుంబ సభ్యులు వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

వాయిదాలకు హాజరుకాని నిందితుడికి రిమాండ్

ఉంగుటూరు: అక్రమంగా గంజాయి రవాణా కేసులో నిందింతుడిని ఆత్కూరు పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడ ఎంఎస్‌ఏ సేషన్స్ కోర్టులో బుధవారం హాజరుపరచినట్లు ఎస్ఐ పైడిబాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ వివరాలను వెల్లడి చేశారు. గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడిగా ఉన్న తమిళనాడు రాష్ట్రం మధురైకి చెందిన రవిశంకర్ ఏడాది నుంచి కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదు. దీంతో న్యాయమూర్తి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఆత్కూరు పోలీసులు మధురై వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి నిందితుడికి 14రోజులు రిమాండ్‌కు విధించారు.

జగనన్న పాలనకే ప్రజల ఓటు

మంత్రి జోగి రమేష్



మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

పెనమలూరు: ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన జగనన్నకే ప్రజలు ఓటు వేస్తారని, నేతలు, కార్యకర్తలు ఓటర్లు అండగా ఉండి ఓట్లు వేయించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. పెనమలూరు గ్రామంలో బుధవారం నేతలు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జగనన్న మాత్రమే చేశారన్నారు.

కూటమి అతుకుల బొంత..

టీడీపీ, బీజేపీ జనసేన కూటమి అతుకుల బొంత అని జోగి రమేష్ విమర్శించారు. 2014లో ఇదే కూటమి ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి గెలిచి దగా చేశారని ఆరోపించారు. ఎన్నికల తరువాత కూటమి పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటారని అన్నారు. టీడీపీ జనసేన పార్టీని ఈ ఎన్నికల్లో మింగేస్తుందని, అలాగే ప్రజలు టీడీపీని ఇంటికి పంపుతారన్నారు.

పెనమలూరుకు మహర్దశ..

జగనన్న తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత పెనమలూరుకు మహర్దశ పడుతుందన్నారు. తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణం, విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి ఆరు లైన్లుగా అభివృద్ధి, బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తారన్నారు. బందరు పోర్టు కారణంగా అనేక పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు, సొసైటి అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ కొడాలి సుష్మా, పంచాయతీ వార్డు సభ్యులు వీరంకి రాఘవులు, షేక్.మీరాబీ, మరీదు నరేష్, గాలంకి లక్ష్మీ, ఎం.ఉపేంద్ర తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం చోడవరం గ్రామంలో కూడా మంత్రి సమావేశం నిర్వహించారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టాలి



వీరవల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పాలన నిరాటంకంగా కొనసాగేందుకు మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని పలువురు నాయకులు కోరారు. బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిప్పనగుంటలో జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, పీఏసీఎస్ చైర్మన్ మూల్పూరు ప్రభుకాంత్, బొమ్ములూరులో యర్రంశెట్టి రామాంజనేయులు నేతృత్వంలోనూ, హనుమాన్‌నగర్‌లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, పార్టీ బీసీ నాయకుడు చెన్నుబోయిన శివయ్య, క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌మూర్తి నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లిలో చెరుకూరి శ్రీనివాస్, సింగన్నగూడెంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కసుకుర్తి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తలారి ఈశ్వరరావు, చిన్నాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. వీరవల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు గూడవల్లి రత్నసుధాకర్, కోడెబోయిన బాబి, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి థెరిస్సా నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, గన్నవరం ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీని, మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను గెలుపించుకునేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

రంజాన్‌కు మసీదులు ముస్తాబు




కంకిపాడు: రంజాన్ పర్వదినానికి మసీదులు ముస్తాబయ్యాయి. ఈనెల 11న రంజాన్ పర్వదినం పురస్కరించుకుని మండలంలోని ఈడుపుగల్లు, కంకిపాడు, నెప్పల్లి, కోలవెన్ను తదితర గ్రామాల్లోని మసీదులను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలకరించారు. విద్యుత్ కాంతులతో మసీదులు కాంతులీనుతున్నాయి. గురువారం ఉదయం కంకిపాడు ఫ్లైఓవర్ సమీపంలోని ఖాళీ స్థలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రార్థనలకు రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ హాజరై, ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపనున్నారు.

ఓటు సద్వినియోగం చేసుకోవాలి

పెనమలూరు: ఉద్యోగస్తులు, వృద్ధులు ఓటు సద్వినియోగం చేసుకోడానికి ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చిందని పెనమలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.రాజు అన్నారు. పెనమలూరులో అన్ని రాజకీయపార్టీల నేతలకు ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాజు మాట్లాడుతూ 85 సంవత్సరాలు పైబడిన వృద్ధ ఓటర్లకు అలాగే అంగవైకల్యంతో కదలలేని ఓటర్లు ఫారం 12డీ ముందుగా ఇవ్వాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఫారం 12 అందజేయాలని అన్నారు. ఓటింగ్‌కు సంబంధించి మోడల్ పోలింగ్ స్టేషన్, మహిళలకు ప్రత్యేకంగా మహిళా పోలింగ్‌స్టేషన్‌పై రాజకీయ పార్టీల నేతలతో చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, వివిధ పార్టీలకు చెందిన నేతలు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, కిలారు వెంకటరత్నం, శుభోశేఖర్, సంగెపురంగారావు, త్రిమూర్తి, ఎం.నరసింహారావు, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు



రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్‌లను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. ఎనికేపాడులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వివాదస్పదమైంది. అలాగే ప్రసాదంపాడు యాదవుల బజార్‌లో బుధవారం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ఆపార్టీ నాయకులు ప్రయత్నించారు. నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు కార్యాలయాలు ఏర్పాటు చేయకూడదు. ఈ విషయంపై మండలాధికారులకు ఫిర్యాదు అందడంతో అడ్డుకున్నారు. నిబంధనల ప్రకారం కూటమి పార్టీల సంయుక్త కార్యాలయం కోసం ఆర్ఓ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. కూటమి పార్టీ తాత్కాలిక కార్యాలయాలకు ఒక్కో జెండా, కూటమి పార్టీలకు ఒక్కో బ్యానర్ మాత్రమే ఉంచాలి. అవి కూడా గరిష్టంగా 4 బై 8 అడుగుల పరిమాణం మాత్రమే ఉండాలి. ఇవేవి పట్టని టీడీపీ నాయకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎనికేపాడు కానూరు వెళ్లే ప్రధాన రహదారిలో, రామవరప్పాడు పొట్టి శ్రీరాముల కాలనీ, రాజుల బజారు, ప్రసాదంపాడులో ఇష్టారాజ్యంగా పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని ఓటర్లను ప్రలోభానికి గురి చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

చెక్‌పోస్టులో రూ.1.75 లక్షల నగదు సీజ్

హనుమాన్‌జంక్షన్ రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కృష్ణా-ఏలూరు జిల్లాల సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో రూ.1.75 లక్షల నగదును పోలీసులు బుధవారం సీజ్ చేశారు. బాపులపాడు మండలం బొమ్ములూరు వద్ద 16వ నంబర్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌లో నిర్వహించిన వాహన తనిఖీల్లో రెండు వేర్వేరు ద్విచక్రవాహనాల్లో నగదు దొరికింది. కచ్చితమైన ఆధారాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఎస్‌టీ టీం ఇన్‌చార్జి కె.సుజాత, హనుమాన్‌జంక్షన్ ఎస్ఐ ఏడీఎల్ జనార్దన్ తెలిపారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న పార్టీ నేతలు

గన్నవరం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ విజయానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమానికి పాటుపడిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకు రావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో తోడునీడగా నిలుస్తున్న వంశీమోహన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఆయనను గెలిపించాలని పిలుపునిచ్చారు. వంశీకి మద్దతుగా గడప గడపకు ప్రచారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ ఎన్నికల సమన్వయకర్త రామిశెట్టి వెంకటేశ్వరరావు, పట్టణ కమిటీ బాధ్యులు తిరివీధి రంగారావు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు పాలిమేర పేతురు, సంయుక్త కార్యదర్శి తిరివీధి నానిబాబు, మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల సురేష్, వార్డు సభ్యురాలు తిరివీధి మరియమ్మ, పార్టీ నేతలు కలపాల డేవిడ్, బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
ఆర్ఎసిపిసి-2, గాయత్రి నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి

1) శ్రీ లింగాల ప్రవీణ్ కుమార్, తండ్రి: సుబ్బారావు
2) శ్రీమతి లింగాల సరిత, భర్త: ప్రవీణ్ కుమార్

డోర్ నెం. 4-62/1, కొత్తపేట, కేసరపల్లి, గన్నవరం, విజయవాడ-521102
అకౌంట్ నెంబర్లు హెచ్‌యల్: 37704367568, సురక్ష: 37708175419
సార్/మేడమ్,

మీరు హెచ్.బి. కాలని బ్రాంచి, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచి హౌసింగ్ లోన్ ఫెసిలిటీ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు లోన్ ది.30-03-2024వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.42,84,327/- (రూ.42,62,192/- + రూ.22,135/-) (అక్షరాల నలభైరెండులక్షల ఎనభైనాలుగువేల మూడువందల ఇరవైఏడు రూపాయలు మాత్రమే) + ఒప్పందపరమైన వడ్డీ మరియు తదుపరి కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొత్తము బకాయిగా ఉన్నవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, పోరంకి, ఆర్‌యస్ నెం.460/5, డోర్ నెం.9-77/4, అసెస్‌మెంట్ నెం.5792, **వెంకట్రామ్ టవర్స్, మొదటి అంతస్థు, ఫ్లాట్ నెం.201,** ప్లింత్ ఏరియా 1119.25 చ॥అడుగులు, కామన్ ఏరియా 70 చ॥అడుగులు, పార్కింగ్ 120 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 942.32 చ॥గు॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 47.116 చ॥గు॥లు శ్రీ లింగాల ప్రవీణ్ కుమార్, తండ్రి: సుబ్బారావు గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.2694/2018, తేది:19-05-2018, కంకిపాడు జెయస్ఆర్ఓ., కృష్ణా జిల్లా. **అపార్ట్‌మెంట్ హద్దులు:** తూర్పు: 30 అడుగుల వెడల్పుగల పంచాయితీ రోడ్డు, దక్షిణం: తలశిల లక్ష్మీపద్మజ గారి ఆస్తి, పడమర: ప్రైవేట్ రోడ్, ఉత్తరం: పటమట పంపింగ్ కెనాల్.
ఫ్లాట్ నెం.201 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

శ్రీ లింగాల ప్రవీణ్ కుమార్, తండ్రి: సుబ్బారావు మీకు బ్యాంకు వారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **ది.04-04-2024వ తేదీన డిమాండ్ నోటీసును** బ్యాంకుచే మీకు జారీచేయడమైనది. కానీ జారీ చేసిన నోటీసును ఋణగ్రహీత(లు)/హామీదారు స్వీకరించనందున **ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది.** బ్యాంకు వారు జారీచేసిన షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్.పి.ఎగా (మొండిబకాయి) వర్గీకరించబడినది. సదరు పైన తెలిపిన ఋణమొత్తము మరియు ఒప్పందపరమైన వడ్డీ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 10-04-2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా